“ఓ రసులుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! ఉమ్మె సాద్ (నా తల్లి) చనిపోయింది. (ఆమె కొరకు) ఏ దానము ఉత్తమమైనది?” దానికి ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు “త్రాగునీరు”. ఆయన ఒక బావిని త్రవ్వించి “ఇది ఉమ్మె సాద్ కొరకు” అన్నారు

సాద్ ఇబ్న్ ఉబాదహ్ (రదియల్లాహు అన్హు) ఉల్లేఖనం – ఆయన రసూలుల్లాహ్ సల్లల్లాహు
అలైహి వసల్లం తో ఇలా అన్నారు: “ఓ రసులుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! ఉమ్మె
సాద్ (నా తల్లి) చనిపోయింది. (ఆమె కొరకు) ఏ దానము ఉత్తమమైనది?” దానికి ఆయన
సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు “త్రాగునీరు”. ఆయన ఒక బావిని త్రవ్వించి “ఇది ఉమ్మె సాద్ కొరకు” అన్నారు.
[హసన్ హదీథుగా ధ్రువీకరించబడింది] [అబూ దావూద్, అన్నసాయీ మరియు ఇబ్న్ మాజహ్ నమోదు చేసినారు:]

సాద్ ఇబ్న్ ఉబాదహ్ (రదియల్లాహు అన్హు) గారి తల్లి చనిపొయింది. ఆయన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ఆమె పేరున ఏ దానము చేయుట ఉత్తమంగా ఉంటుంది అని అడిగారు. దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం త్రాగునీరు ఏర్పాటు చేయుట ఉత్తమమైనది అని అన్నారు. అపుడు ఆయన ఒక బావిని త్రవ్వించి దానిని తన తల్లి పేరున అర్పణ చేసారు.

https://sunnah.global/hadeeth/te/show/65613